మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 12-08-2025 | సంపుటి : 14 | సంచిక :67 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 12-08-2025 | Volume :14 | Issue:67 | Pages:8 | Cost : 3 |

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## 18 ఏళ్లు నిండిన వారికి తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్..

## ఆగస్ట్ 13 వరకు అవకాశం!



తెలంగాణ సర్కార్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోంది. ముఖ్యంగా రైతులపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది ప్రభుత్వం. రైతు భరోసా, రైతు బీమా, పసల్ బీమా యోజన వంటి పథకాలు అమలు చేస్తోంది. అయితే రైతులకు పంట పెట్టుబడి సాయంలో ఆర్థిక ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో రైతు భరోసా నిధులు విడుదల చేసింది. ప్రభుత్వం రైతు బీమా పథకాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మకమైన పథకాల్లో ఒకటైన 'రైతు బీమా'కు కొత్తగా దరఖాస్తు చేసుకునేందుకు చివరి గడువు ఆగస్ట్ 13. ఈలోగా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం రైతులకు సూచించింది. కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పొందిన రైతులు, అలాగే గతంలో పాస్ బుక్ ఉన్నప్పటికీ ఈ స్కీమ్‌లో చేరని వారికి కూడా అవకాశం ఇస్తోంది. ఆగస్ట్ 13వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 76 లక్షల మందికి పైగా పట్టాదారు పాస్ బుక్ ఉన్న రైతులు ఉన్నారు.ఇదిలా ఉండగా, ఈ రైతు బీమా పథకాన్ని ఆగస్ట్ 14, 2018లో ప్రారంభమైంది. ఈ పథకం కింద నమోదు చేసుకున్న రైతు దురదృష్టవశాత్తు మరణించినట్లయితే అతని కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుంది. ఇది సహజ

2లో

# కేసీఆర్ కీలక నిర్ణయం



సంగారెడ్డి, ఆగస్ట్ 11: ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన సమావేశమయ్యారు.ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం.రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉదృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

## మంత్రి వెంకట్ రెడ్డి సెటైరికల్ కామెంట్స్



హైదరాబాద్: మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గురువును మించిన శిష్యుడని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. జగదీష్ రెడ్డి ఇంటర్నేషనల్ లీడర్ అని ఎద్దేవా చేశారు. ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు కమిషన్లు ఎవరు ఇస్తే వాళ్ళ వెంట తిరిగేవారని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో ఎకరం రూ.50 లక్షలు ఉంటే.. జగదీష్ రెడ్డి ఫామ్‌హౌస్‌లో ఎకరం రూ.40 కోట్లు ఉంటుందని చెప్పుకొచ్చారు.

జగదీష్ రెడ్డి ఫామ్‌హౌస్ 80 ఎకరాలతో కేసీఆర్ జేజమ్మ లెక్క ఉటుందని మంత్రి వెంకట్ రెడ్డి ఆరోపించారు. జగదీష్ రెడ్డి చేసిన అవనీతిపై విచారణ చేపిస్తున్నామని బాంబు పేల్చారు. కేసీఆర్ కంటే ఎక్కువ జగదీష్ రెడ్డి సంపాదించారని దుయ్యబట్టారు. త్వరలో అవినీతికి పాల్పడిన నాయకులు చిట్టా బయటకు తీస్తామని స్పష్టం చేశారు. అవినీతికి పాల్పడిన నాయకులు తప్పకుండా.. రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అనంతరం కేసీఆర్ అరెస్ట్‌పై వెంకట్ రెడ్డి సెటైరికల్‌గా స్పందించారు. సినిమాల్లో విలన్ల అరెస్టు క్లైమాక్స్ వరకు జరగదని తెలిపారు. విలన్లు ఫైనల్లోనే.. అరెస్ట్ అవుతారని గుర్తుచేశారు. అరెస్ట్ అనేది తమ పనికాదని.. పోలీసులు చూసుకుంటారని పేర్కొన్నారు. కేసీఆర్ చేసిన అవినీతి తెలిస్తే గుండె పలిగి చనిపోతారని విమర్శించారు. కాళేశ్వరం నివేదికతో కేసీఆర్ అస్సలు రంగు బయటపడిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఎప్పుడు అరెస్ట్ అవుతారో చెప్పలేమని కానీ అరెస్ట్ మాత్రం ఖాయమని మంత్రి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## హైడ్రాకు మార్షల్స్ షాక్.. స్పందించిన రంగనాథ్



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు.హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడించారు.మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %ఊ% అర్బన్ డెవలప్‌మెంట్శాఖ కూడా.. జీతాలు పెంచే అంశంపై పరిశీలన చేస్తుందని తెలిపారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఎక్కువ గంటలు పనిచేస్తే.. ఓవర్ టైమ్ ఇవ్వాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని రంగనాథ్ వెల్లడించారు.

## ఉక్రెయిన్ అధ్యక్షుడితో తాజా పరిణామాలపై చర్చించిన ప్రధాని మోదీ



ఉక్రెయిన్‌లో తాజా పరిణామాలపై భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ సోమవారం టెలిఫోన్ ద్వారా చర్చించారు. ఈ సందర్భంగా ఆ దేశ అధ్యక్షుడు జెలెన్ స్కీ తమ దేశ పరిస్థితులు, ఇటీవల జరిగిన పరిణామాలపై తన అభిప్రాయాలను భారత ప్రధానితో పంచుకున్నారు. ప్రాంతీయ పరిస్థితులు, యుద్ధ ప్రభావం, అంతర్జాతీయ సమాజం స్పందన వంటి అంశాలపై కూడా తన అభిప్రాయాలు వెల్లడించారు. సంభాషణలో ప్రధాని మోదీ.. ఉక్రెయిన్ సమస్యకు శాంతియుత పరిష్కారం సాధించే దిశగా భారతదేశం ఎప్పటికీ నిలకడైన,

2లో

## సీఎం రేవంత్ నా టార్గెట్

హైదరాబాద్: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ.. సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా.. రేవంత్ రెడ్డిపై విరుచకపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డుకున్నారని మండిపడ్డారు.తనకు మంత్రి

2లో




## రేవంత్‌పై దాఖలైన అట్రాసిటీ కేసులో పిటీషనర్‌కు సుప్రీం చురకలు



హైదరాబాద్, ఆగస్టు11 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు దాఖలు చేసిన పిటీషనర్ పెద్దిరాజుపై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. హైకోర్టు న్యాయమూర్తి మౌసమి భట్టాచార్యకు అఫిడవిట్ రూపంలో క్షమాపణలు చెప్పాలని సీజేఐ బీఆర్ గవాయ్ ధర్మాసనం పిటీషనర్ పెద్దిరాజును హెచ్చరించింది. రేవంత్‌రెడ్డిపై పెద్దిరాజు దాఖలు చేసిన కేసును గతంలో కొట్టేసింది తెలంగాణ హైకోర్టు. ఆ కేసును నాగ్‌పూర్ బెంచ్‌కి బదిలీ చేయాలని సుప్రీంలో ట్రాన్స్‌ఫర్ పిటీషన్ దాఖలు చేశారు పెద్దిరాజు. హైకోర్టు న్యాయమూర్తిపైనా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు పిటీషనర్ పెద్ది రాజు. పిటీషన్ డ్రాఫ్ట్ చేసిన ఏఓఆర్, పెద్దిరాజులపై ఆగ్రహం వ్యక్తం చేసింది సుప్రీం ధర్మాసనం. హైకోర్టు న్యాయమూర్తి మౌసమి భట్టాచార్యకు వెంటనే క్షమాపణలు చెప్పాలని సీజేఐ బీఆర్ గవాయ్ ధర్మాసనం తెలిపింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు సుప్రీం ధర్మాసనం వాయిదా వేసింది.

## 18 ఏళ్లు నిండిన వారికి తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్..

మరణమైనా, ప్రమాదవశాత్తు మరణమైనా ఈ పథకం వర్తిస్తుంది. ఈ బీమా మొత్తాన్ని ప్రభుత్వం నేరుగా నామినీ బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుంది. అయితే ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే రైతులు కొన్ని పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. రైతుల నుంచి ఎటువంటి ప్రీమియం వసూలు చేయకుండా, తెలంగాణ ప్రభుత్వం స్వయంగా ఎల్ఐసి (%జా×జ%) కి ప్రీమియం చెల్లిస్తుంది. మొదటి సంవత్సరంలో ఒక్కో రైతుకు రూ. 2,271.50 చొప్పున ప్రీమియం చెల్లించింది ప్రభుత్వం. అయితే ప్రతి సంవత్సరం ఈ ప్రీమియం మొత్తం పెరుగుతూ వస్తుంది. అయినా కూడా ప్రభుత్వం ఈ భారాన్ని రైతులపై మోపకుండా తానే భరిస్తోంది.

## ఉక్రెయిన్ అధ్యక్షుడితో తాజా పరిణామాలపై చర్చించిన ప్రధాని మోదీ

స్థిరమైన వైఖరిని పాటిస్తుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే.. త్వరగా దేశంలో శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు సహాయపడే అన్ని ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో అవసరమైన సహాయం అందించడానికి భారత్ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం, సాధ్యమైనంత తొందరగా శాంతి పునరుద్ధరించడమే తమ ప్రాధాన్యం అని మోదీ స్పష్టం చేశారు.ఇరువురు నేతలు భారత్-ఉక్రెయిన్ ద్వైపాక్షిక భాగస్వామ్యం పురోగతిని రివ్యూ చేశారు. వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగం, విద్య, మానవతా సహాయం వంటి విభాగాల్లో సహకారాన్ని మరింత విస్తరించే దిశగా చర్చించారు. భవిష్యత్తులో కూడా ఇరువురూ సన్నిహితంగా సంప్రదింపులు కొనసాగించేందుకు అంగీకరించారు.

# సీఎం రేవంత్ నా టార్గెట్

పదవి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవిపై హైకమాండ్ మాట ఇచ్చిన విషయం సహా.. కొందరు అడ్డుకుంటున్నారనే వాస్తవాలను భట్టి బయటపెట్టారని చెప్పారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదన్నారు. ప్రజలుకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానట్లు స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి

**నాగారం, నమస్తే హైదరాబాద్:(ఆగష్టు 11)** సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన గొలుసుల నరేష్ (27), గొలుసుల ప్రశాంత్ (23) ఇద్దరు వరుసకు అన్నదమ్ముళ్లు ( చిన్నన్నా, పెద్దనాన్న కొడుకులు) ఇద్దరు కలిసి ఆదివారం రాత్రి వ్యక్తిగత పని నిమిత్తం తిరుమలగిరి మండలం తొండ గ్రామం నుంచి బైక్ పై సూర్యాపేటకు బయలుదేరారు. ఈ క్రమంలో నాగారం మండలం ఫణిగిరి గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం అతి వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టడంతో నరేష్ తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే వెనుక కూర్చున్న ప్రశాంత్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం సూర్యాపేటలోని ఏరియా ఆస్పత్రికి తరలించారు. కాగా గొలుసుల ప్రశాంత్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. కాగా ఇరువురు అవివాహితులు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ఎం. ఐలయ్య తెలిపారు.

## ఎన్ టి పి సి రోడ్ లో వాహన చెకింగ్ నిర్వహించిన పోచారం పోలీసులు



**పోచారం ఆగస్టు 11 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ పరిధిలోని ఎన్టిపిసి చౌరస్తా వద్ద సిఐ రాజు ఆదేశాల మేరకు ఎస్సై నాగేశ్వరరావు మరియు సిబ్బందితో కలిసి ఎన్టిపిసి రోడ్డు వద్ద వెహికల్ చెకింగ్ నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బండి పేపర్లు ఫోన్లో గాని పేపర్ రూపంలో గానీ తమ వద్ద ఇప్పుడు ఉండేలా చూసుకోవాలన్నారు, హెల్మెట్ కంపల్సరిగా వేసుకోవాలని చెప్పారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**పోచారం ఆగస్ట్ 11(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలో మంగళవారం (12.08.25) నారపల్లి ఏ ఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అన్నోజిగూడ, ఎస్ ఎల్ ఎన్ ఎస్ కాలనీ, ఎల్ఐజి, జైపూర్ కాలనీ, సత్య నగర్ కాలనీ, సాయి నగర్ కాలనీ, ఇందిరా నగర్ ఓల్డ్ విలేజ్. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, ఆర్ జి కే బ్లాక్, ఆర్.ఎన్.ఆర్ హైట్స్, మయూరి డెవలపర్స్, సాయి నగర్, మెమరీల్డ్ హైట్స్, సూర్య నగర్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# బహిరంగంగా మద్యం తాగడం, డిజె ఉపయోగం పై పోలీస్ నిఘా

### పిర్యాదుదారులతో మాట్లాడి పిర్యాదులు పరిశీలించిన జిల్లా ఎస్పీ కె. నరసింహ

**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగష్టు 11)** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె. నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.అదేవిదంగా బహిరంగంగా మద్యం తాగడం పై, డిజెల వినియోగంపై ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నాయి, ఇబ్బందులు కలుగుతున్నాయి అని ప్రజలు పోలీసులను ఆశ్రయిస్తున్నారు, ప్రజలకు ఇబ్బంది కలిగేలాగా బహిరంగంగా మద్యం తాగినా, డీజే లు ఉపయోగించిన కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు. వీటిపై పోలీసు నిఘా ఏర్పాటు చేశాము నిభందనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని అన్నారు.




# నాగారంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవ ర్యాలీ

### ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి
### మండల వైద్యాధికారి ఎనగందుల నాగరాజు





**నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగష్టు 11)** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాగారం ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు మాట్లాడుతూ పిల్లల కడుపులో క్రిముల (పొట్టలో నట్టలు )వలన కలిగే అనారోగ్య సమస్యలను నివారించుటకు భారత ప్రభుత్వం 2015 వ సంవత్సరం నుండి జాతీయ నులిపురుగుల దినోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించి సంవత్సరానికి రెండుసార్లు ఫిబ్రవరి ఆగస్టు నెలలో అన్ని రాష్ట్రాల్లో డివార్మింగ్ ప్రోగ్రాం నిర్వహిస్తూ ఒకటి నుండి 19 సంవత్సరాలు వయసు గల పిల్లలకి నులిపురుగుల నిర్మూలన కొరకు ఆల్బెండజోల్ మాత్రలను వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని,మల విసర్జన వెళ్లి వచ్చిన తరువాత, భోజనం చేసే సమయంలో చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని, టాయిలెట్కి వెళ్ళినప్పుడు మట్టిలో ఆడేటప్పుడు కాళ్ళకు చెప్పులు ధరించాలని,శుభ్రమైన నీరు, ఆహారం తీసుకోవాలని సూచించారు. నులిపురుగుల బారిన పడినట్లైతే రక్త హీనత బారినపడి తరుచుగా అనారోగ్యానికి గురవుతారని తెలిపారు. అందుకొరకు ఆల్బెండ జోల్ 400 మాత్రలు ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1 నుండి 2 సంవత్సరాల వయసు గల పిల్లలకు సగం మాత్ర, 2 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు పూర్తి మాత్రలు తిసుకోవాలని సూచించారు. అనంతరం మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో, జూనియర్ కాలెజ్ లోని 1 నుండీ 19 సంవత్సరాల వయసు గల పిల్లలకు ఆల్బెండల్ 400 ఎంజి మాత్రలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహిశీల్దార్ హరి కిషోర్ శర్మ, ఎంపీడీవో కే. మారయ్య, మండల విద్యాధికారి వాసం ప్రభాకర్,సామాజిక అరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్, హెడ్ మాస్టర్ జ్ఞానేశ్వర్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, పిహెచ్ఎన్ఓ అరుణ కుమారి,సూపర్ వైజర్ రామచంద్ర,నాగమ్మ,అరోగ్య సిబ్బంది, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల క్రీడా విభాగంలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** పారాస్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో వికలాంగుల క్రీడల విభాగంలో కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ కు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వారిని అభినందించారు ఇందులో రన్నింగ్ లో పవన్ కళ్యాణ్ సిల్వర్ మెడల్ ,ప్రేమ్ కుమార్ కాంస్య పథకం అలాగే %ు%37 విభాగంలో సురేందర్ కాంస్య పథకం టి20 విభాగంలో కె.ఆశిష్ కాంస్య పథకం సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు అయినప్పటికీ మనోధైర్యంతో ముందుకెళ్లి అత్యుత్తమ ప్రదర్శన కనబరచడం ఆనందించదగ్గ విషయమని, తల్లిదండ్రులు కూడా క్రీడల విభాగంలో పిల్లల్ని ప్రోత్సహిస్తే దేశానికి మంచి పేరు తీసుకువస్తారని క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, ఇప్పటికే కూకట్ పల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లో క్రీడలకు సంబంధించి షటిల్ కోర్టులు, ఇండోర్ స్టేడియంలు ఇలా ఏర్పాట్లు చేశామని వీటిని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తెలిపారు.



# నులిపురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :జాతీయ నులిపురుగుల నిర్మలన దినోత్సవం సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ప్రభుత్వ పాఠశాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నులి పురుగులు నివారణ కొరకు ఉచిత మందులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా ఎల్లమ్మబండ ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్ల ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరియు డాక్టర్లు మాట్లాడుతూ నులి పురుగులు చాలా ప్రమాదకరమైనవి, పిల్లలు అపరిశుభ్రమైన ప్రదేశాల్లో ఎక్కువగా ఆటలు ఆడటం, మల విసర్జన ద్వారా నులి పురుగులు వ్యాప్తిచెందే అవకాశాలున్నాయని అన్నారు. ఈ నులి పురుగుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే ఉత్తమం అన్నారు. అలాగే భోజనం చేసే ముందు తప్పకుండా చేతులు శుభ్రంగా కడుక్కోవాలి మరియు పరిశుభ్రమైన నీటిని తాగాలి అని అన్నారు. పిల్లలందరూ వైద్య నిపుణులు మరియు ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని ఆరోగ్యంగా ఉండాలని తెలియచేసారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, గుడ్ల శ్రీనివాస్, డాక్టర్లు డి.మౌనిక, సుజీలీల, కృష్ణవేణి, సంతోషి, రాజ్యలక్ష్మి, శిశిరేఖ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట వరం : కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**ఉప్పల్, ఆగష్టు 11 ( నమస్తే హైదరాబాద్ ):** సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజల పాలిట వరంగా మారిందని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ అన్నారు. సోమవారం నాచారం డివిజన్ కు చెందిన పలువురికి వివిధ కారణాలవల్ల ప్రైవేటు వైద్యం చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యింది. కార్పోరేటర్ లబ్ధిదారులు ఫాతిమా ఉన్నిసా కు రూ. 21,000 రూపాయలు, నాచం నాగరాజు కు 2లక్షల 25 వేలు, సుగుణకు రూ.23 వేల రూపాయలు మంజూరయ్యాయి. కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ సి ఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు.



# పదోన్నతి పొందిన సహ ఆచార్యులకు సన్మానం





**ఉప్పల్, ఆగస్టు 11 ( నమస్తే హైదరాబాద్):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఇటీవల అసోసియేట్ ప్రొఫెసర్/ సహ ఆచార్యులుగా పదోన్నతి పొందిన వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్ (జంతుశాస్త్రం), డా.ఎన్ రాజశ్రీ (అర్థశాస్త్రం) లను ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షతన అధ్యాపక సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ పదమూడేళ్ళ పాటూ అంకితభావంతో చేసిన సేవకి గుర్తింపు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది సంఘం కార్యదర్శి జె.విశ్వనాథ్ కుమార్, డా.సి హెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, కె.గీత, డా.ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు, డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, ఎం స్రవంతి, పి.విజయలక్ష్మి, ఎల్ అనూష, కె.అరుణ, పి.సూర్య, దామోదర్, పుష్ప, షకీలా తదితరులు కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాభినందనలు తెలిపారు.

## ఉప్పల్ ప్రధాన రహదారిని పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 11 ( సూర్య రేఖ ):** ఇటీవల కురుస్తున్న వర్షాలతో ఉప్పల్ ప్రధాన రహదారి గుంతలు పడి ప్రజలు వాహనదారులు అతలాకుతలం అవుతుండడంతో సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డుని కారులతో కలిసి పరిశీలించారు. గుంతలను ఎప్పటికప్పుడు పూడ్చి వేయాలని అధికారులకు సూచించారు. అధికారులు వెంటనే చేస్తామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చి పనులను ప్రారంభించారు. ముఖ్యంగా ఉప్పల్ బస్టాండ్ నుంచి నల్లచెరువు వరకు పెద్ద ఎత్తున గుంతలు పడడంతో అధికారులు పూడ్చి వేసేందుకు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బంది, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్, ఆగస్టు 11 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ మార్కెట్ వద్ద గల జిల్లా పరిషత్ సెకండరీ హై స్కూల్ లో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో మాత్రల పంపిణీ చేస్తామని, 1-19 సంవత్సరాలున్న వారంతా ఈ మాత్రలు వేసుకోవాలని సూచించారు. పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి, రక్తహీనతను అధిగమించేందుకు, రోగనిరోధక శక్తి పెంచేందుకు ఇవి దోహదపడతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ సి.ఉమా గౌరీ , స్కూల్ హెడ్ మాస్టర్ అశోక్ , డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి , డి ఐ ఓ. కౌషిక్ , ఉప్పల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సౌశిల్యా రాణి, ఉప్పల్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాలు

### – శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో



**ఉప్పల్, ఆగస్టు 11 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ వెంకట్ రెడ్డి నగర్ లో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవాదళ్ ఆధ్వర్యంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి ఉత్సవాలు పచ్చిమట్ల అనిల్ గౌడ్ , సుదగాని మల్లేష్ గౌడ్, తాళ్ల బాలకృష్ణ గౌడ్ , రాజు గౌడ్ ,శ్రీశైలం గౌడ్ ,కిరణ్ గౌడ్ ,షానుర్ బాబుగౌడ్ ,కుమార్ గౌడ్ ల అధ్యక్షతన రామంతాపూర్ గౌడ బంధుమిత్రుల సహకారంతో జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ ,ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి , రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్, ఓ బి సి ప్రెసిడెంట్ ఆనంద్ కుమార్ గౌడ్ , అఖిలభారత రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు, వేములయ్య గౌడ్ , హబ్సిగూడ మాజీ కౌన్సిలర్ కైలాష్ పతి గౌడ్ ,ఓబీసీ మోర్చా నాయకులు సోమశేఖర్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం సాయికిరణ్ ,గీత సెల్ కన్వీనర్ రఘుపతి గౌడ్ , ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ , టీఆర్ఎస్ సోమిరెడ్డి ,టీఆర్ఎస్ నాయకులు నవీన్ ,శ్రీ కౌండిన్య వెల్ఫేర్ అసోసియేషన్, వెంకట్ రెడ్డి నగర్ గౌడ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, జిఎస్ వెంకన్న గౌడ్ , ట్రెజరర్ శంకరయ్య గౌడ్ , పూజారి సోమయ్య గౌడ్, మధు గౌడ్ , యాదగిరి గౌడ్, రమేష్ గౌడ్, బి. అనిల్ గౌడ్, అరవింద్ గౌడ్, ఓబీసీ డివిజన్ ప్రెసిడెంట్ శివ గౌడ్, ఆదినారాయణ గౌడ్, టి ఆర్ ఎస్ వి ప్రశాంత్ గౌడ్, మల్లేష్ గౌడ్ ,శ్రీ శ్రీ శ్రీ త్రిశక్తి నల్ల పోచమ్మ దేవాలయం అధ్యక్షులు సుధాకర్ , శంకర్ ,సుదర్శన్ రెడ్డి ఇతర కుల సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మీ లైసెన్స్ వ్యాలిడిటీ అయిపోయిందా.. ఇంట్లో నుంచే ఇలా సింపుల్‌గా రెన్యువల్ చేసుకోండి!

భారతదేశంలో డ్రైవింగ్ చేయడానికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడితే భారీ జరిమానా చెల్లించాలి. అదేవిధంగా, మన దేశంలోని అనేక రాష్ట్రాల్లో, డ్రైవింగ్ లైసెన్స్ యొక్క చెల్లుబాటు వ్యవధి 20 సంవత్సరాలు లేదా డ్రైవర్ వయస్సు 50 సంవత్సరాల వరకు ఉంటుంది. అయినప్పటికీ, మీ డ్రైవింగ్ లైసెన్స్ గడువు ముగియబోతున్నట్లయితే, గడువు ముగిసేలోపు మీరు ఇంటి నుండి ఆన్‌లైన్‌లో సులభంగా మీ లైసెన్స్‌ను రెన్యువల్ చేసుకోవచ్చు. దీని కోసం, ఆన్‌లైన్‌లో డ్రైవింగ్ లైసెన్స్‌ను ఎలా రెన్యువల్ చేసుకోవాలో ఇప్పుడు స్టెప్‌బై స్టెప్ తెలుసుకుందాం.ముందుగా, మీరు రవాణా శాఖకు చెందిన అధికారిక వెబ్‌సైట్ ని సందర్శించాలి.వెబ్‌సైట్ హోమ్‌పేజీలో, మీరు ఆన్‌లైన్ సర్వీసెస్‌పై క్లిక్ చేసి, ఆపై డ్రైవింగ్ లైసెన్స్ సంబంధిత సర్వీసెస్‌పై క్లిక్ చేయాలి.

## కుమారుడు తప్పిపోయాడని ఫిర్యాదు చేసిన తల్లి



**ఘట్కేసర్ ఆగస్టు 11 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో తన కుమారుడు తప్పిపోయాడని ఫిర్యాదు చేసిన తల్లి. వివరాల్లోకెళ్తే వరంగల్ కు చెందిన సందీప్ 28 తన కుటుంబంతో హైదరాబాదులోని మాదన్నపేటలో నివసిస్తున్నాడని, భార్యతో గొడవ పడి ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాలేదని, మొబైల్ ఇంట్లో పెట్టి వెళ్ళాడని, మరుసటి రోజు తాను ఘట్కేసర్ లోని మైసమ్మ గుట్ట పరిధిలోని భారత్ పెట్రోల్ బంకులు ఉన్నాడని తెలిసి, భార్య కడప లత బంధువులతో కలిసి చుట్టుపక్కల వెతకగా, ఎటువంటి సమాచారం లేకపోవడంతో ఘట్కేసర్ లో సీఐ బాలస్వామికి ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘట్కేసర్ చౌరస్తాలో వెహికల్ చెకింగ్, డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన ఎస్ హెచ్ ఓ బాలస్వామి



**ఘట్కేసర్ ఆగస్టు 11 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వెహికల్ చెకింగ్, అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించిన ఎస్ హెచ్ ఓ బాలస్వామి. బాలస్వామి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కంపల్సరిగా ధరించాలని, డ్రగ్స్ పై అవగాహన ప్రతి ఒక్కరికి ఉండాలని చౌరస్తా వద్ద ఉన్న ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాఘవేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## టిఎంజెఎఫ్ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరించిన సిఐ ప్రవీణ్ కుమార్




**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోతెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ (టిఎంజెఎఫ్) రాష్ట్ర 2వ మహాసభ పోస్టర్‌ను సోమవారం ధర్మసాగర్ సీఐ ప్రవీణ్‌కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మాదిగ జర్నలిస్టులు సంఘటితంగా ముందుకు సాగుతూ వృత్తి పరంగా నైపుణ్యం పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిజం సామాజిక బాధ్యత కలిగిన వృత్తి అని,ప్రజల సమస్యలను వెలుగులోకి తేవడంలో పాత్రికేయుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎంజెఎఫ్ ధర్మసాగర్ మండల ఇంచార్జ్ హన్మకొండ ప్రసాద్, సీనియర్ జర్నలిస్టులు పృథ్వీరాజ్, మాధ్యూ, రణధీర్,స్టీఫెన్,చిట్యాల రమేష్,అనిల్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నీ మర్యాదపూర్వకంగా కలిసిన మడికొండ బిజెపి నాయకులు

**కాజిపేట్ ఆగస్టు 11 నమస్తే హైదరాబాద్** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని కలిసిన మడికొండ బీజేపీ నాయకులు. ఇటీవలే తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గా ఎన్నికైన రామచంద్రరావు ని హైదరాబాద్ లో ని బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో బీజేపీ వరంగల్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ దువ్వ నవీన్ ఆధ్వర్యంలో మడికొండ మండల నాయకులు కలిసి శాలువ తో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు పిట్టల రమేష్ మరియు మండల నాయకులు నార్లగిరి సాయి, అరవింద్ ,నంగునూరి సాయి చరణ్ ,సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్‌లో వరంగల్ రహదారి నిర్మాణం మరమ్మత్తు బాధ్యతలను జీహెచ్ఎంసీకి అప్పగించండి

౦-ఎలివేటెడ్ కారిడార్‌తో ఉప్పల్ మార్గం అధ్వాన్నంగా మారింది
౦-మంత్రి వెంకట్‌రెడ్డిని కోరిన పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్ యాదవ్



**ఉప్పల్, ఆగస్టు 11 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్-నారపల్లి వరకు చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగంగా సాగడం లేదని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పనులు చేపట్టి ఏడు సంవత్సరాలు అయినప్పటికీ ఎక్కడి పనులు అక్కడనే ఉన్నాయన్నారు. ఈ పనుల కారణంగా ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి తీవ్రంగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారై నిత్యం రాకపోకలకే కాకుండా ప్రమాదాలు కూడా జరుగుతున్నాయన్నారు. వరంగల్ జాతీయ రహదారి కావడంతో ప్రతిరోజూ వేలాది మంది నివాసితులు, ప్రయాణికులు, పాఠశాల విద్యార్థులు ఈ మార్గం గుండానే రాకపోకలను రాగిస్తున్నట్టుగా చెప్పారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. సోమవారం పరమేశ్వర్‌రెడ్డి ,వజ్రేష్ యాదవ్ లు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందచేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి పరిస్థితి దారుణంగా తయారు అయిందన్నారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ రింగురోడ్డు నుంచి నల్లచెరువు వరకు రహదారి నిర్మాణం లేదా మరమ్మత్తు పనులను జీహెచ్ఎంసీ చేసేలా ఆర్ అండ్ బీ నుంచి ఎన్ఓసీ ఇప్పించాలని పరమేశ్వర్‌రెడ్డి కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్‌కు ఫోన్ చేసినట్టుగా పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. కారిడార్ విషయాన్ని పక్కన పెట్టి వెంటనే రోడ్డు నిర్మాణం, కావాల్సిన మరమ్మతులను చేపట్టాలని ఆదేశించారని పరమేశ్వర్‌రెడ్డి చెప్పారు.

# వాహనాలను వరుస క్రమంలోని ఉంచాలి.. సి ఐ అన్వర్ భాష




**నమస్తే హైదరాబాద్ :** బ్యాంకుల ఏటీఎంలు, పార్కింగ్ స్థలాలు వద్ద సెక్యూరిటీ సిబ్బంది నియమించుకోవాలని సీఐ అన్వర్ భాష అన్నారు.ఆయా బ్యాంకుల మేనేజర్లు సమావేశము సర్కిల్ కార్యాలయంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాహనాలు వరుస క్రమంలో వర్కింగ్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్ఐ శివ నాగరాజు,ఆయా బ్యాంకుల మేనేజర్ లు పాల్గొన్నారు

# సత్యా నగర్ లో డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తా

౦ రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు





**ఉప్పల్, ఆగస్టు 11 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్‌లోని సత్యా నగర్ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ను కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో కలిసి సోమవారం సత్యా నగర్, శ్రీనగర్ కాలనీ, భవాని నగర్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సత్యా నగర్‌లో డ్రైనేజీ పనులు ఎక్కువ భాగం ఇప్పటికే మంజూరై పనులు జరుగుతున్నాయని మిగిలిన భాగం కూడా త్వరలోనే మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. సమస్యను తెలియజేసిన వెంటనే కాలనీలో జలమండలి అధికారులతో కలిసి పర్యటించి సమస్యను స్వయంగా చూసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కార్పొరేటర్ ను స్థానికులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్‌తో పాటు బస్తీవాసులు పాల్గొన్నారు.

# శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికిమంచిరాజువిరాళం రూ 25001/-



**నమస్తే హైదరాబాద్ :** గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారి అనివేటి మండపం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. అనివేటి మండప నిర్మాణానికి భక్తులు తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు. సోమవారం కందుకూరు పట్టణంలోని మంచిరాజు వెంకట మురళీమోహన్ ధర్మపత్ని అపర్ణ గార్ల చిన్న కుమారుడు షణ్ముఖ శ్రీహర్ష మరియు కోడలు. దుర్గ చిత్ర దంపతుల పేరుమీద రూ 25001/-లు అమ్మవారికి కానుకగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కొడాలి కోటేశ్వరరావుకు, పిడికిటి వెంకటేశ్వర్లు కు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# నులి పురుగుల నివారణకు మందుల పంపిణీ చేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 11 ( నమస్తే హైదరాబాద్):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1-19పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని ఉప్పల్‌లో కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. సోమవారం ఉప్పల్‌లోని ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాత్రలను రజితాపరమేశ్వర్‌రెడ్డిగారు పంపిణీ చేశారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పరాన్నజీవుల ఇన్ఫెక్షన్ రేటును తగ్గించవచ్చని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. పేగు పురుగుల నిర్మూలన చేయవచ్చున్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని 1-19 సంవత్సరాల మధ్య ఉన్న పిల్లలకు పాఠశాలలు మరియు అంగన్‌వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తున్నట్టుగా చెప్పారు. ప్రతి బిడ్డను నులిపురుగుల రహితంగా తీర్చిదిద్దాలని కోరారు.
కార్యక్రమంలో ఏఎన్ ఎంలు వనమాల, పాఠశాల హెచ్ ఎం. హ్యారిసింగ్ రాథోడ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి,ప్రేమ్, దూద భాస్కర్, విజయ్ అన్వర్, మహంకాళి రాజు, విజయ్ కుమార్,బాకారం అరుణ్, రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి ప్రతీకలు- సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్



**నమస్తే హైదరాబాద్ :** క్రీడా పోటీలు మానసిక ఉల్లాసం కల్గిస్తాయని సీనియర్ సివిల్ జడ్జి కె సురేష్ అన్నారు.సోమవారంనాడు కోదాడ కోర్టులో ఆగస్టు 15న సందర్భంగా న్యాయవాదుల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులు తమ వృత్తి పని ఒత్తిడి లో ఉంటారని వారికి చెస్, క్యారమ్స్, షటిల్ లాంటి ఆటలు వారికి మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. న్యాయవాదులు ఆటలు ద్వారా తమ ఒత్తిడి తగ్గించుకోవాలని, ఆటలు మానసిక, శారీరక దృఢత్వంకు, ఐక్యతకు దోహదం చేస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ రెడ్డి, కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, గేమ్స్ కార్యదర్శి బండారు రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు వై. సుధాకర్ రెడ్డి, మేకల వెంకట్రావు, తమ్మినేని హనుమంతరావు, రంజాన్ పాషా, సాధు శరత్ బాబు, సిలివేరు వెంకటేశ్వర్లు, యశ్వంత్, ఈదుల కృష్ణయ్య, కోడూరు వెంకటేశ్వర్లు, గోవర్ధన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ,మహాసభల గోడపత్రిక విడుదల



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :**మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభల గోడపత్రిక ఇందిరానగర్ కాలనీ చౌరస్తాలో విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ, మహాసభలో 2025,ఆగస్టు 19 నుంచి 22 వరకు మహారాజా గార్డెన్, గాజులరామారం షాపూర్ నగర్, కుత్బుల్లాపూర్ మండలం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో మహాసభలు జరుగుతాయని తెలియజేశారు. ఈ మహాసభలలో తెలంగాణ రాష్ట్రం నుంచి 1000 మంది ప్రతినిధులు పాల్గొని 4 రోజులు ప్రజా సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలను నిర్ణయిస్తారు. భారతదేశంలో 100 సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ దేశంలో మతసామరస్యం కోసం లౌకిక రాజ్యం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక పార్టీగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు బాపిరాజు, బి కే ఎం యు మండల కార్యదర్శి కె మహాలక్ష్మి, మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు ఇస్తారి, సోమరాజు, సిహెచ్ మోహన్ రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిలిచిన పొగాకు వేలం కొనుగోలు రైతుల నిరసన

**నమస్తే హైదరాబాద్ :** పొగాకు గిట్టుబాటు ధరను కల్పి%శీ% స్తామని హామీ ఇస్తేనే పొగాకు వేలం కొనుగోళ్లను జరుగుతాయని, లేకపోతే కొనుగోళ్ళను జరగనీయమని రైతులు సోమవారం నిరసనను వ్యక్తం చేశారు. కనిగిరి రోడ్ లో ఉన్న26వ పొగాకు బోర్డు వేలం కేంద్రముకు ఇప్పగుంట క్లస్టర్ నుంచి 829 పొగాకు బేల్లులను అమ్మకానికి నిమిత్తం రైతులు తీసుకొచ్చారు. బోర్డు అధికారులు, సిబ్బంది హామీ ఇస్తేనే కొనుగోలను జరుగుతాయని రైతులు తెలిపారు. పోగాకు వేలం కేంద్రము నిర్వహణ అధికారి కిరణ్ సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



# పోలీసులకు డ్రోన్ కెమెరాను బహూకరణ

## యోధ డయాగ్నస్టిక్స్ అధినేత కంచర్ల సుధాకర్

**నమస్తే హైదరాబాద్ :** సంఘవిద్రోహశక్తులు మీద అసాంఘిక కార్యకలాపాల మీద నిఘా ఉంచడానికి ఉపయోగపడే రూ.1,50,000/- విలువ చేసే డ్రోన్ కెమెరాను యోధ డయగ్నోస్టిక్స్ అధినేత అయిన కంచర్ల సుధాకర్ తండ్రి అయిన కంచర్ల వెంకటేశ్వర్లు ద్వారా డిఎస్పి సిహెచ్ బాలసుబ్రమణ్యంకు అందజేసారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా డ్రోన్ కెమెరాను అందజేసిన కంచర్ల సుధాకర్ ని ఆయన అభినందించారు. దాత తండ్రిని చిరు సన్మానంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐ షేక్ .అన్వర్ బాషా ,గుడ్లూరు సిఐ జి.మంగారావు , పట్టణ ఎస్ఐ పులి శివ నాగరాజు పాల్గొన్నారు.

# నన్ను కాపాడండి: నరసింహ




: రెక్కల కష్టాన్ని నమ్ముకున్న వ్యక్తి దిక్కుతోచని స్థితిలో..

: రెక్కాడితే గాని డొక్కాడని వ్యక్తి ప్రాణాల కోసం పోరాటం

: సహాయం కోసం ఎదురుచూపులు

**హైదరాబాద్, ఆగస్టు 11 ( నమస్తే హైదరాబాద్) :** రెక్కాడితే గాని డొక్కాడని జీవితానికి పెద్ద కష్టం వచ్చి పడింది. తన కష్టంతో కుటుంబాన్ని పోషిస్తున్న ఇంటి పెద్దకు మహా విపత్తే తాకింది. మాయదారి ప్రస్తుత సమాజంలో వింత వింత రోగాలు పొంచి ఉండగా, ఒక్క చిన్న చితుకు ప్రాణాలను గాల్లో కలిపేస్తున్నాయి. ఇప్పుడు అలాంటి అరుదైన, ప్రాణాంతక వ్యాధి 37 ఏళ్ల నర్సింహని పట్టిపీడిస్తోంది.

కాస్రోసివ్ ఎసోఫాగియల్ స్ట్రిక్చర్ అనే క్లిష్టమైన వ్యాధి బారిన పడి, ఇప్పటివరకు పలు శస్త్రచికిత్సలు ఎదుర్కొన్న నర్సింహ, తాజాగా నిమ్స్‌లో చేసిన ఎండోస్కోపి పరీక్షలో ఈసోఫాగస్‌లో ల్యూమినల్ నారోయింగ్ ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. తినే ఆహారం సులభంగా దిగకపోవడం వల్ల బలహీనత రోజురోజుకు పెరుగుతోంది.

ఈసోఫాగోప్లాస్టీ, కోలోజెజునల్, జెజె ట్రాన్స్‌వర్స్ అనాస్టమోసిస్ వంటి క్లిష్ట ఆపరేషన్లు ఇప్పటికే పూర్తయ్యాయి. కానీ ఇంకా క్రమం తప్పకుండా చికిత్స అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, ఈ చికిత్స ఖర్చులు ఆ కుటుంబ ఆర్థిక స్తోమతకు మించినవిగా మారడంతో వారు విలవిలలాడుతున్నారు.

శస్త్ర చికిత్సలే కాకుండా మందులు కూడా ఖరీదైనవి కావడంతో ఆ కుటుంబం ఏమి చేయలేని పరిస్తితులలో దైవం మీద భారం వేసి దాతలుముందుకు రావాలని వేడుకుంటున్నారు.

నర్సింహ స్వయం ఉపాధితో హైదరాబాద్ లో జీవనం కొనసాగిస్తూ ఉండే వాడు. వయస్సు చిన్నది కావడం అతనికి ఇద్దరు పిల్లలు చిన్నవారు కావడంతో. తనకు జరుగరనిదేమైన అయితే భార్యాపిల్లలు దిక్కుతోచనివారవుతారని కన్నీటిపర్యంతరమయ్యారు. ఆయన మాట్లాడుతూ

" నా ఆరోగ్యం కోసం మాత్రమే కాదు, నా ప్రాణం కోసం పోరాడుతున్నాను. మీ చిన్న సహాయం నా జీవితం నిలబెట్టగలదు. ఒక్కరోజులో ఎంతో ఖర్చు పెడుతారు నాకోసం ఎంతో కొంత ఆర్థిక సాయాన్ని చేస్తే నన్ను నా కుటుంబాన్ని కాపాడిన వారవుతారు " అని నర్సింహ కన్నీటితో దాతలను వేడుకుంటున్నారు.

సహాయం అందించదలచిన వారు UPI ID crazyadds805-1@oksbi ద్వారా లేదా ఫోన్ 8886022290 ద్వారా సహాయం చేయగలరు




# పిఏసిఎస్ చైర్మన్ లు నియామకం



**నమస్తే హైదరాబాద్ :** శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గం లోని పిఏసిఎస్ లకు చైర్మన్ ల, సభ్యుల నియామకం కార్యక్రమము సోమవారం జరిగింది.కావలి పిఏసిఎస్ చైర్మన్ గా కాటా భాస్కర్ రెడ్డి, సభ్యులుగా సోమయ్య రమణ, కమతం ప్రసాద్ ,మద్దూరుపాడు పిఏసిఎస్ చైర్మన్ గా గుంటూరు మల్లికార్జున, సభ్యులుగా కొమర వెంకటేశ్వర్లు, పాపన బోయిన సుబ్బారావు ,సర్వాయపాలెం పిఏసిఎస్ చైర్మన్ గా సందు వెంకయ్య, సభ్యులుగా మంగలి తిరుమల, దేగ తిరుమల,ఇందూపూరు పిఏసిఎస్ చైర్మన్ గా ఏందేటి హరికృష్ణ, సభ్యులుగా ఎస్.కే బాబయ్య, గుణపాటి ఫణికుమార్ రెడ్డి నియామకంలను చేపట్టారు.

పెద పుత్తేడు పిఏసిఎస్ చైర్మన్ గా ఈదల రవి క్రిష్ణారెడ్డి, సభ్యులుగా సంగవరపు శ్రీనివాస శర్మ, కాకులూరి శ్రీహరి నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టబోతున్న వీరికి ఆయన అభినందనలు తెలిపారు. త్వరలో వీరు ప్రమాణస్వీకారం చేయనున్నారు.. పిఏసిఎస్ ల నుండి రైతులకు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందేలా చూడాలని కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి



ఆసిఫాబాద్, ఆగస్టు 11 ( ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఇజిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెబ్బెన మండలం గోలేటికి చెందిన తిరుపతి తన పేరిట గల పట్టా భూమిని సింగరేణి సంస్థ భూ సేకరణ చేసినందున ఇట్టి భూమిలో 324 నీలగిరి చెట్లకు సంబంధించిన నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులు..

- సిర్పూర్(టి) మండలం డోర్‌పల్లికి చెందిన రుషి తన పేరిట చింతలమానేపల్లి మండలం రన్‌వెల్లి గ్రామ శివారులో గల లావుని పట్టా భూమిని వేరొక వ్యక్తి అక్రమంగా పట్టా పొందాడని అట్టి పట్టా రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.
- చింతలమానేపల్లి మండలం బూరెపల్లికి చెందిన సునీత తాను పదవ తరగతి చదివానని, తనకు బూరెపల్లి గ్రామ డీలర్‌గా నియమించాలని దరఖాస్తు అందజేశారు.
- దహెగాం మండలం కమ్మర్‌పల్లికి చెందిన షాజియాబేగం తన భర్త తాతల పేరిట గల భూమిని తనకు తెలియకుండా పట్టా మార్పిడికి ప్రయత్నిస్తున్నందున నిలుపుదల చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.
- పెంచికలపేట మండలం ఎల్కపల్లికి చెందిన పెంటయ్య తాను సాగుచేస్తున్న ప్రభుత్వ భూమిని లావుని పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.
- సిర్పూర్(టి) మండలం డోర్‌పల్లికి చెందిన విఠల్ తన కుమారుడికి 9వ తరగతిలో ఏదైనా గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు.
- సిర్పూర్(టి) మండల కేంద్రానికి చెందిన బుజ్జి తాను సిర్పూర్(టి) శివారులో సాగు చేస్తున్న భూమికి పట్టా మజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.

సౌర విద్యుత్ ఏర్పాటుకు నివేదికలు రూపొందించాలి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో సౌర విద్యుత్ ఏర్పాటుకు మూడు రోజుల్లో నివేదికలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో అన్ని ప్రభ్వు కార్యాలయాలు, పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, పోడు పట్టా భూములకు ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, వసతిగృహాలు అన్ని యజమాన్యాల గురుకులాల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు కావాల్సిన వైశ్యాలం, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యాలయంలో ఖాళీ స్థలాల వివరాలు అందించాలని తెలిపారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం కింద సాగునీరు అందించేందుకు అర్హులైన వారి జాబితాను రూపొందించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని యజమాన్య పాఠశాలలు, కళాశాలలు, గురుకులాలు, అంగన్‌వాడీ కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించి వర్షపు నీరు పొదుపు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, జిల్లాకు ఆరు వేల ఇంకుడు గుంతల నిర్మాణాలు లక్ష్యంగా నిర్దేశించామని తెలిపారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

ఆసిఫాబాద్ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యా హ్న భోజనంలో విద్యార్థులకు మోనూ ప్రకారం పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం ఆసిఫాబాద్ మండలం వట్టివాగు కాలనీలోని గిరిజన ప్రాథమిక పాఠశాల, దిశా ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్‌లు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తరగతిలో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నాలుగో తరగతి విద్యార్థులకు పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు సౌర కుటుంబం, గ్రహాల గురించి ఆంగ్లంలో వివరించ డంతో విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, ఏసీఎంవో ఉద్దవ్, ఎస్సీఆర్పీ రవీందర్, ప్రధానోపాధ్యాయుడు మాదవరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి వంద రోజులు పని దినాలను కల్పించాలి.. ఏపీ డి శ్రీనివాసరావు




**నమస్తే హైదరాబాద్ :** ప్రతి కుటుంబానికి ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం కింద 100 రోజులు పని ది నాలను కల్పించాలని ఏపీ డి శ్రీనివాసరావు అన్నారు. ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సిబ్బంది సమావేశము సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతలు ప్రకారము నాలుగు గంటలసేపు శ్రామికులుపని చేయాలని సూచించారు. పనికి రానివ్వవారికి మస్టరులను వేయ రాదని సూచించారు. ఒకరికి బదులు మరొకరు బదులు వస్తే మస్టర్లను వేయరాదని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీఓ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏ.కే.యూ. బి.ఎడ్ మూడో సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసిన రిజిస్ట్రార్



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలో గల బి.ఎడ్ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబందించి మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి సూచనల మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు సోమవారం సాయంత్రం విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 10955 మంది విద్యార్థులు హాజరు కాగా, వారిలో 94.37 శాతంతో 10339 మంది విద్యార్థులు పాసైనట్లు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు విలేకర్లకు తెలియ జేశారు.ఆంధ్ర కేసరి యూనివర్సిటీ స్థాయిలోను, ఆయా కళాశాలల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు, సి.ఈ. ప్రొఫెసర్ జి. సోమశేఖర తదితరులు అభినందించారు. మూడో సెమిస్టర్ ఫలితాల విడుదల కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు తోబాటు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సి.ఈ. ప్రొఫెసర్ సోమ శేఖర,పీ.జీ కో ఆర్డినేటర్ (నాన్ కాన్ఫిడెన్షియల్ ) డాక్టర్ ఆర్. శ్రీనివాస్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు సూడా శివరామ్ తో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరాముల వారి ఆలయ నిర్మాణానికి భూపూజఇంటూరి సౌజన్య



**నమస్తే హైదరాబాద్ :** మండలసాలిపేట పంచాయతీ పరిధిలోని కర్లపాలెం గ్రామానికి చెందిన ఆర్ అండ్ ఆర్ కాలనీ కొత్తగా నిర్మించనున్న శ్రీరాముల వారి ఆలయానికి ఈరోజు వేడుకగా భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, దామెర హిమవంశీ గారితో కలిసి కందుకూరు ఎమ్మెల్యే శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు గారి సతీమణి శ్రీమతి ఇంటూరి సౌజన్య గారు, వారి కుమారుడు సందీప్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.గ్రామ ప్రజలందరి సహకారంతో, దాతల ఆర్థిక సహాయంతో ఆలయ నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారి సతీమణి శ్రీమతి ఇంటూరి సౌజన్య గారికి గ్రామస్తులు మహిళలు ఘన స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు గద్దగుంట శ్రీనివాసులు, చిత్తారి మల్లికార్జున మేకల మాల్యాద్రి, షేక్ బాబు, మద్దసాని శ్రీనివాసులు, పోలుగంగు కృష్ణ అత్తింటి శ్రీనివాసులు, కల్లూరి శైలజ, జొన్నలగడ్డ రమణమ్మ అల్లం సుమతి, సింగమనేని పద్మ గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ..

# నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేశారా..?

హైదరాబాద్, ఆగస్టు 11: జవహర్ నవోదయ విద్యాలయ (%జీవీఎ%) విద్యా సంస్థల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులకు మరో రెండు రోజులో ఛాన్స్. ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోనివారు తుది గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. గతంలో ఇచ్చిన ప్రకటన మేరకు జులై 29, 2025వ తేదీతోనే తుది గడువు ముగిసింది. అయితే ఇటీవల దరఖాస్తు స్వీకరణ గడువును పొడిగిస్తూ %జీవీఎ% ప్రకటన జారీ చేసింది. తాజా నిర్ణయంతో దరఖాస్తు దారులకు మరికొంత సమయం లభించినట్లైంది. అందువల్ల అర్హులైన, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఆగస్టు 13వ తేదీ రాత్రి 11.59 గంటలలోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

కాగా దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం 654 జేఎన్‌వీల్లో ఆరో తరగతిలో సీట్ల భర్తీకి రెండు విడతల్లో ప్రవేశ పరీక్ష 2026 నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో డిసెంబర్ 13, 2025 న తొలి విడత ప్రవేశ పరీక్ష జరుగుతుంది. ఇక జమ్మూ కశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో ఏప్రిల్ 11, 2026న మలిదశ ప్రవేశ పరీక్ష జరగనుంది. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఎవరైనా ఆగస్టు 13వ తేదీలోపు అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో 15, తెలంగాణలో 9 నవోదయ విద్యాలయ (జేఎన్‌వీ)లు ఉన్నాయి.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం రాత్రి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ళకు చెందిన పోలిశెట్టి శ్రీనివాసులు - హరిత దంపతుల కుమార్తె ప్రీతి రిసెప్షన్ కార్యక్రమం జమ్మలపాలెం లోని కెవిఆర్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక అగ్రహారం కు చెందిన గొట్టిపాటి జస్మిత, గీతిక ల ఓణీల కార్యక్రమం జమ్మలపాలెం లోని ఎస్ వి ఆర్ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కావలి పట్టణం పెంకుల ఫ్యాక్టరీ కి చెందిన మొద్దు శ్రీనివాసులు- రమణమ్మ దంపతుల కుమార్తె సంధ్యారాణి వివాహ రిసెప్షన్ కార్యక్రమం కావలి పట్టణంలోని రామిరెడ్డి తోట కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం చింతం వారి వీధికి చెందిన చవల ప్రసాద్ - ఉషారాణి దంపతుల కుమార్తె పోలాక్షి వివాహ రిసెప్షన్ కార్యక్రమం కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# రక్తదానం చేసిన మాచవరపు గౌతమ్ కుమార్



**నమస్తే హైదరాబాద్ :** రక్తదానం చేసి మూడు నెలలు అవుతోంది నేను కెనడా వెలుతున్నాను వెళ్ళే ముందు బ్లడ్ డొనేషన్ చేసి వెళ్ళాలి అని బ్లడ్ డొనార్స్ వాట్సాప్ గ్రూపు సభ్యుడు కందుకూరు పట్టణం కోటా రెడ్డి నగర్ కి చెందిన మాచవరపు గౌతమ్ కుమార్ గత కొన్ని రోజులుగా అనుకుంటూ ఉండగా ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్ లో ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం %ాంజవ% రక్తం అవసరం అని తెలుసుకుని వెంటనే కందుకూరు నుండి ఒంగోలు వెళ్లి రక్తదానం చేసి వచ్చారు.గౌతమ్ కుమార్ గారు కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ యన్.ఐ ఏం విరమణయ్య కుమారుడు

తండ్రి నుండి సేవాభావాన్ని పుణికిపుచ్చుకున్న గౌతమ్ గారు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎవరు అడిగినా కాదనకుండా పాజిటివ్ గా స్పందిస్తూ రక్తదానం చేస్తూ ఎంతో మంది ప్రాణాలను కాపాడారు.రక్తదానం చేసిన గౌతమ్ కి పేషెంట్ తరపు బంధువులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు గారు మాట్లాడుతూ తాను కెనడా వెలితే మళ్ళీ ఇప్పుడల్లా మాతృ దేశంలో రక్తదానం అవకాశం రాదని, విదేశీ ప్రయాణ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తన సామాజిక బాధ్యత మర్చిపోకుండా రక్త దానం తో ఒక రోగి ప్రాణాలు కాపాడడం అభినందించ తగ్గ విషయం అని అన్నారు. గౌతమ్ కుమార్ సామాజిక బాధ్యత దేశభక్తి స్పూర్తిదాయకం అని ప్రశంసించారు.

# అచ్చంపేట మండలం వేల్పూరు సొసైటీ చైర్ పర్సన్ గా జువ్వా పాల్గొన్న భాష్యం





**నమస్తే హైదరాబాద్ :** అచ్చంపేట మండలం వేల్పూరు సొసైటీ చైర్ పర్సన్ గా జువ్వ రామారావు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ
సొసైటీ కమిటీలు పదవిని బాధ్యతగా తీసుకుని రైతులకు సేవలందించాలని కోరారు సొసైటీలను అభివృద్ధి కేంద్రాలుగా మార్చుకుని రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులకు చేరువ చేసేలా పని చేయాలని ఎమ్మెల్యే చెప్పారు

నూతన కమిటీలు ప్రతి రైతుకు అందుబాటులో ఉండి సేవలు తెలిపారు నియోజకవర్గంలోని ప్రతి రైతు అభ్యున్నతి కోసం అనునిత్యం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ తెలుగు మహిళ, పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ నేత వేగుంట రాణి, మైనార్టీ సీనియర్ మహిళా నేత నూర్జహాన్, నందిగాం ఆశీర్వాదం, గంధం కోటేశ్వరరావు, పెదకూరపాడు సొసైటీ చైర్ పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, నల్ల మేకల వెంకటేశ్వర్లు, క్రోసూరు మండల నాయకులు మన్యం శ్రీనివాసరావు, ఇంకా వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు స్థానిక ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు

# రైతులను ఆదుకునేందుకు అన్నదాత సుఖీభవ ఎమ్మెల్యే భాష్యం



**నమస్తే హైదరాబాద్ :** రైతులను ఆదుకునేందుకే అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతుల ఖాతాలో నగదు జమ చేయడం పై పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ హర్ష వ్యక్తం చేశారు సోమవారం సొసైటీ చైర్పర్సన్ ప్రమాణస్వీకారం కి హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడారు ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీ లో ఒకటైన అన్నదాత సుఖీభవ పథకాన్ని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపించిందన్నారు.రైతుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ అన్నీ విధాలుగా రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్న ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో రైతే రాజు అనే పదాన్ని నిజం చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కూటమి అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి!



**నమస్తే హైదరాబాద్ :** నెల్లూరులో 17, 18, 19 తేదీలలోజరిగే సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కందుకూరు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు పిలుపునిచ్చారు. స్థానిక కోటారెడ్డి భవన్ లో సిపిఐ కౌన్సిల్ సమావేశం నత్తా రామారావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సిపిఐ జిల్లా మహాసభల అనంతరం ఈనెల 20 నుండి 25వ తేదీ వరకు సిపిఐ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో జరుగుతున్నాయని ఆ మహాసభలకు కందుకూరు నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టేలా ఈ మహాసభలు జరుగుతాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని హామీలను అమలు చేస్తున్నామని ప్రకటనలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. బడుగు బలహీన కార్మిక కర్షక పేద ప్రజలకు ప్రాంతీయ పార్టీలు అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తారని అధికారం చేపట్టిన తర్వాత ప్రజల వైపు చూడండి పరిస్థితి ఉంటుందని ప్రతి ఒక్కరూ ఆ విషయం గమనించి తమ ఓటు విలువను కాపాడుకోవాలని ఆయన అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల తర్వాత జరిగే జిల్లా, రాష్ట్ర మహాసభలలో అనేక అంశాలను చర్చించడం జరుగుతుందని ఈ మహాసభలకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు వై. ఆనందం మోహన్, కె.మురళి, సిహెచ్. దుర్గాప్రసాద్, బొజ్జ చంద్రమోహన్, నరసయ్య, కౌన్సిల్ సభ్యులు బొల్లోజుల బాల బ్రహ్మచారి, కోటేశ్వరరావు, ఉప్పుటూరు మాధవరావు, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, కే రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు మండలంలో సీఎం సహాయనిధి చెక్కులు 49 మందికి అందజేత



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని 49 మంది లబ్ధిదారులకు 16,60000 రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులను మన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఈరోజు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అందజేయడం జరిగింది. చెక్కుల అందినటువంటి ఈ లబ్ధిదారులందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి హనుమంతరావు, మరియు చిలుకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు సొందుమియా, నరసింహారావు, కొండా నరేష్, పొందూరి రమేష్, మంగయ్య, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యువకులు , ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# పానంగి శేషయ్య గోపతోటి నారాయణ చిత్రపటాలకు పూల మాలల తో ఘన నివాళులు

### లకుమాల మధుబాబు మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు

**నమస్తే హైదరాబాద్ :** మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య ఆదేశాల మేరకు సోమవారం మాలమహానాడు నల్లగొండ జిల్లా కార్యాలయంలోని నల్లగొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు అధ్యక్షతన మాల మృతవీరులైన పానంగి శేషయ్య గోపతోటి నారాయణ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు అర్పించి మాట్లాడారు
1997 ఆగస్టు 11 న మాల మహానాడు అధ్యక్షుడు పివి రావు పిలుపు మేరకు ఉమ్మడి రాష్ట్రంలోని నలుమూలల నుండి జనం హైదరాబాద్ ను ముంచెత్తారు. సికింద్రాబాద్ రాణిఘంజ్, జేమ్స్ స్ట్రీట్, బైబిల్ హౌస్, లోయర్ ట్యాంక్ బండ్, కవడీ గూడ, గాంధీ నగర్, ఇందిరా పార్కు, ఆర్టీసీ క్రాస్ రోడ్, పబ్లిక్ గార్డెన్స్, ప్యారడైస్ సెంటర్, ఖైరతాబాద్, చుట్టుపక్కల ఎటు చూసినా మాలలతో ఇసుక వేస్తే రాలనంతగా జనంతో నిండిపోయినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పానంగి శేషయ్య, గోపతోటి నారాయణ పోలీసులు జరిపిన లాఠీ ఛార్జ్ లో ప్రాణాలు కోల్పోయినారు
మాల జాతి కోసం ప్రాణాలు కోల్పోయిన పానంగి శేషయ్య గోపతోటి నారాయణ ఇరువురి చిత్రపటాలకు మరియు పివి రావు గారి చిత్రపటానికి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగానివాళులు అర్పించి జోహార్లు తెలియజేస్తూ వారి యొక్క



ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలోని మాలమహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శి పాలపాటి సుమలత, రాష్ట్ర కార్యదర్శి శాలెం రాజు మాల మహానాడు నల్లగొండ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు రాయల మౌనిక సూర్యాపేట జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు బోయిన్ల అరుణ మరియు పెద్దవూర మండల నాయకులు బూరుగు అంజయ్య తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించినారు.

# గ్రామాలలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధిపై ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డిప్రశ్న



**నమస్తే హైదరాబాద్ :**దేశంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నైపుణ్యాభివృద్ధి పెంపుదల చేయుటకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలతో చెల్సుకున్న వప్పందాలు, లబ్ధిదారులు, ప్రైవేటు భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి పెంపుచర్యలు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత మంత్రి, జయంత్ చౌధరీ సమాదానమిస్తూదేశంలో గ్రామీణ ప్రాంతాలతో పాటు అన్ని ప్రాంతాలలోని వారికి నైపుణ్యాభివృద్ధి పెంపుదలకు పి.యం. కుశాల్ వికాస్ యోజన, జం సిక్షన్ సంస్థాన్, నేషనల్ ట్రైనింగ్ ప్రమోషన్ స్కీం, క్రాఫ్ట్స్ మెన్ ట్రైనింగ్ స్కీం మొదలగు పధకాలను పారిశ్రామిక శిక్షణ సంస్థల ద్వారా కేంద్ర నైపుణ్యాభివృద్ధి మంత్రిత్వ శాఖ పలు ప్రభుత్వ సంస్థలతోఅమలుచేయుచున్నదని తెలిపారు.ప్రభుత్వ - ప్రైవేటు భాగస్వామ్యంతో ఆధునిక సాంకేతికలను వృత్తిపరమైన నైపుణ్యాలను ప్రజలకు కలుగజేయబడుచున్నదని, దీనిక్రింద 25 లక్షల మంది యువత లబ్ది పొందారని తెలిపారు. ప్రపంచ అవసరాలకు తగ్గట్టు, దేశ ప్రజలు ముఖ్యంగా యువత నైపుణ్యాల పెంపుదలకు అనేక జాతీయ అంతర్జాతీయ ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం సహకారంతో, అనేక వృత్తి విధ్య శిక్షణ కార్యక్రమాలను



ప్రాజెక్టులను ప్రభుత్వంఅమలుచేయుచున్నదని ఆయన తెలియజేశారు.

# గ్రీవెన్స్ డే ఏర్పాటుపై అవగాహన కల్పించండి

## సమస్యలపై ప్రతి ఒక్కరూ గ్రీవెన్స్ డే ను ఉపయోగించుకోవాలితాసిల్దార్ బండ కవిత



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి తాసిల్దార్ కార్యాలయం లోసోమవారం 11 గంటలకు గ్రీవెన్స్ డే ఏర్పాటు కాగా మండల అధికారులు అన్ని శాఖల నుండి హాజరయ్యారు, కానీ ఫిర్యాదుదారులు ఆర్జీ లు పెట్టుకోవడానికి తక్కువ సంఖ్యలో వచ్చారు. సూర్యాపేట జిల్లాలోని గరిడేపల్లి పెద్ద మండలం ఐన సమస్యలు లేవా ఉంటే అధిక సంఖ్యలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ డే ను ఎందుకు ఉపయోగించు కోక పోవడం, గ్రీవెన్స్ డే ఏర్పాటుపై అవగాహన లోపం వల్ల పలు గ్రామాలలో తెలియకపోవడమే దీనిపై వివరణ కోరగా తాసిల్దార్ మాట్లాడుతూగ్రీవెన్స్ డే కి ఫిర్యాదుదారులు ఆర్జీలు పెట్టుకోవడానికి అందరూ తమ సమస్యలపై ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో తమ అర్జీలను ఇవ్వాలని కోరారు.మీడియా మిత్రులు గ్రీవెన్స్ డే పై వార్తలు ద్వారా అందరికీ తెలియపరచాలని ఆమె కోరారు

# మనిషికి జన్మనిచ్చేది అమ్మ అయితే పునర్జన్మ నిచ్చేది రక్తదాత

## జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు - పిల్లి. శివశంకర్



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ పట్టణంలో ఒక ప్రయివేట్ హిస్పిటల్ లో ఒక పెద్దావిడ కు రక్తం తక్కువగా ఉంది అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం కావాలి అని నాగుల్ మీరా జనచైతన్య ట్రస్ట్ నిర్వాహకులు అయినా పారా.సాయి, పిల్లి.శివశంకర్ లకు సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించి జనచైతన్య ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి. శివశంకర్ ఏ పాజిటివ్ బ్లడ్ గ్రూప్ డోనర్ కటారి లిఖిత్ తో మాట్లాడి, రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు పిల్లి.శివశంకర్ మాట్లాడుతూ రక్తదానం అనేది చాలా గొప్ప పని ఎందుకంటే మనం రక్తాన్ని సృష్టించలేం దానం మాత్రమే చేయగలం ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరానికి రెండు మూడు సార్లు రక్తదానం చేయొచ్చు మీరు చేస్తున్న రక్తదానం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుంది ఈరోజు రక్తదానం చేసిన కటారి లిఖిత్ కి హృదయ పూర్వక అభినందనలు.రక్తదానానికి కులం లేదు రక్తదానానికి మతం లేదు అదేవిదంగా ప్రజలకు, యువతకు రక్తదానం చేయడం పట్ల ఇంకా అవగాహన కల్పిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతాం అని ఈ సందర్భంగా వారు అన్నారు.

# కోదాడ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ సందర్శించిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి

## స్కూల్ సమస్యలను పరిష్కరిస్తానని హామీ




**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణానికి కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ ( బాలుర)ను సోమవారం కోదాడ నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. వారితోపాటు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొన్నారు.

పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు డి. మార్కండేయ ఉపాధ్యాయులు బృందం పాఠశాలలో ఉన్న ఇబ్బందులు సమస్యలను గురించి పరిష్కారం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 12 తరగతి గదులు పూర్తి నిర్మాణం జరగకపోవడం, వంటగది హ్యాండ్ వాష్ ఏరియా నిర్మాణం పూర్తి కాకపోవడం, బాలురు బాలికలకు సరిపడా మరుగుదొడ్లు నిర్మాణం కాకపోవడం, వర్షాలకు పాఠశాలలో ఉన్న ఆడిటోరియం వర్షపునీరుతో నిండిపోవడం, పాఠశాల ఆట స్థలం యందు నీరు నిలవడం, నీటిని రహదారి మురుగు కాలవలో కలపడానికి ఏర్పాట్లు చేయవలసిందిగా, పాఠశాలలో సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి కళావేదిక నిర్మాణం చేయవలసిందిగా కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది . అనంతరం శాసనసభ్యురాలని పాఠశాల ఉపాధ్యాయలు పూలమాల,శాలువాతో సన్మానించడం జరిగింది.

# మహిళల భద్రత కోసమే షీ టీమ్స్




**నమస్తే హైదరాబాద్ :** కోదాడలోని కె.ఆర్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సూర్యాపేట జిల్లా “ షీ టీమ్” ఆధ్వర్యంలో కోదాడ విభాగం వారు విద్యార్థులకు చైతన్య సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల తెలుగు అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, “కోదాడ షీ టీం హెడ్ కానిస్టేబుల్ యం. కవిత “ పాల్గొని ఆమె మాట్లాడుతూ సమాజంలోని అమ్మాయిలు, మహిళలు సురక్షితంగా ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా వాళ్లలో ఆత్మస్థైర్యాన్ని నింపడం కోసం షీ టీమ్స్ పనిచేస్తున్నాయని ఆమె అన్నారు. అమ్మాయిలను, విద్యార్థినులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించడంజరుగుతుందని, ఈవ్ టీజింగ్ లకు పాల్పడే ఆకుతాయిల తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి సమక్షంలోనే కౌన్సిలింగ్ ఇస్తామని, అయినప్పటికీ నేరం చేసి పట్టుబడితే నిర్భయ కేసులు పెడతామని ఆమె హెచ్చరించారు. షీ టీం బృందం నిఘా సూక్ష్మ కెమెరాలతో, సాధారణ దుస్తులతో జనంలో కలిసిపోయి ఆకతాయిలను, వేధింపులకు గురి చేసే వారిని గుర్తిస్తున్నామని అందుకే ఇలాంటి కార్యకలాపాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళల భద్రత కోసం రక్షణ కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ టీం ప్రతి ఒక్కరికి ఈ నేరాలపై అవగాహన ఉండేలా సదస్సులు, కౌన్సిలింగులు చేస్తున్నామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపాల్ ఆర్ .పిచ్చిరెడ్డి, షీ టీం బృందం కానిస్టేబుల్ కె.సాయి జ్యోతి, కానిస్టేబుల్ జి. నాగేంద్రబాబులతో పాటుగా అధ్యాపకులు జి. యాదగిరి, వి.బల భీమారావు, ఆర్.రమేష్, పి. రాజేష్, ఎం. రత్నకుమారి, బి. రమేష్ బాబు, జి .వెంకన్న, కె. రామరాజు, జి. రవి కిరణ్, జి .నాగరాజు, ఎస్. గోపికృష్ణ, ఎస్కే. ముస్తఫా, ఈ. నరసింహారెడ్డి, ఎస్. కే. ఆరిఫ్, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్ .చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, టీ.మమత, డి.ఎస్. రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి..- సిఐ చరమందరాజు..

## - ఆలయ ప్రాంగణాలలో రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక ఫ్లెక్సీలకు అనుమతి లేదు.

## - జాతరలో డిజేల నిర్వహణకు పూర్తి నిషేదం



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో త్వరలో జరగనున్న ముత్యాలమ్మ జాతర ప్రశాంతంగా జరుపుకోవడానికి పట్టణ ప్రజలంతా సహకరించాలని సిఐ చరమందరాజు కోరారు.సోమవారం స్థానిక సిఐ కార్యాలయంలో ముత్యాలమ్మ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ నెల 17,18 తేదీలలో జరుగు ముత్యాలమ్మ జాతర 21 వ తేదీన జరగనున్న కనదుర్గమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా..గత ఏడాది మాదిరిగా ప్రణాళిక బద్దంగా జాతర నిర్వహించాలని సూచించారు..అదే విధంగా రెండు ముత్యాలమ్మ ఆలయాలు ,కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణాలలో ఎటువంటి రాజకీయ,సామాజిక,ఆధ్యాత్మిక సంబందింత ఫ్లెక్సీలు పెట్టరాదని చెప్పారు.జాతరలో డిజేలకు అనుమతి లేదని అన్నారు.జాతర కావలసిన బందోబస్తును ఏర్పాటు చేస్తామని కమిటి సభ్యులకు తెలిపారు.



**నమస్తే హైదరాబాద్ :** సత్తెనపల్లి పట్టణం పదవ వార్డు నందు శిఖా ఏడుకొండలు గారి తల్లి మరణించిన వార్త తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించి బంగారమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన. సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు. శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నియోజకవర్గ స్థాయిలో వివిధ అభివృద్ధి పనులు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి.కోదాడ మండలం తొగర్రాయి లో యం. జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 20 లక్షల తో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంబోత్సవం,

కోదాడ మండలం భీక్యా తండాలో అనారోగ్యంతో ఉన్న శ్రీమతి బానోతు మస్రు (మాజీ సర్పంచ్ బానోతు అంబేద్కర్ గారి తల్లి) గారి పరామర్శ,కోదాడ మండలం రెడ్లకుంటలో యం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు 20 లక్షల తో నిర్మించిన గ్రామపంచాయతీ నూతన భవనం ప్రారంబోత్సవం,కోదాడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో సీఎంరఫ్ చెక్కుల పంపిణీ, కోదాడ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర శ్రీ సాయి రాం డిజిటల్ స్టూడియో ప్రారంబోత్సవం, నడిగూడెం లో పిఎసిఎస్ నిధులు 60 లక్షల తో నిర్మించిన గోడౌన్ ప్రారంబోత్సవం, అనేక అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలనలో రాష్ట్ర ప్రజలు, నా నియోజకవర్గ ప్రజలు నిత్యం సుఖసంతోషాలతో ఉండాలని, వారికోసం నిరంతరం నా వంతు కర్తవ్యం గా ప్రజల కొరకు సేవ చేస్తానని, ప్రతి ఒక్కరూ ఏ సమయంలో అయినా ఏ ఆపద వచ్చిన, ఏ సమస్య వచ్చినా, తక్షణమే నేను స్పందించి వారి యొక్క అవసరాలను తీరుస్తానని, ప్రతి ఒక్కరూ నన్ను మీతోబుట్టుగా భావించి, నేను చేసే ప్రతి సేవను ఉపయోగించుకోగలరని నా నియోజకవర్గ ప్రజలకు హామీ ఇస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గంలో వివిధ హోదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహిళా సోదరీ, సోదరీమణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మిగిలింది మూడు రోజులే..

వాంకిడి, ఆగస్టు 11 : ప్రాథమిక సహకార సంఘాలు(పీఏసీఎస్) పాలకవర్గాల పదవీ కాలం ఆగస్టు 14తో ముగియనుంది. ఇంకా మరో మూడు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. దీంతో పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ పరభుత్వ హయాంలో నియమించిన పాలకవర్గాలే ఇంకా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ మార్పుతో చాలా మంది చైర్మన్లు, డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 77 ప్రాథమిక సహకార సంఘాలు (పీఏసీఎస్)లు ఉన్నాయి. ఒక్కో ప్రాథమిక సహకార సంఘంలో 13 మంది డైరెక్టర్లు మొత్తం 1,001 మంది డైరెక్టర్లు కొనసాగుతున్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం పీఏసీఎస్‌ల పాలకవర్గాల పదవీ కాలాన్ని ఆరు నెలల పాటు పొడిగించింది. ఈ గడువు సమయం కూడా ఆగస్టు 14వ తేదీతో ముగిసిపోనుంది.

- ప్రభుత్వ నిర్ణయమే కీలకం...

పీఏసీఎస్‌ల పదవీ కాలం పొడిగింపు విషయంలో ప్రభుత్వ నిర్ణయమే కీలకంగా మారునుంది. ఆగస్టు 14 లోపు గడువు సమయం పొడిగింపుపై ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే ఆగస్టు 15 నుంచి పీఏసీఎస్‌లతో పాటు డీసీసీబీ పాలకవర్గాలు పూర్తిగా రద్దయ్యే అవకాశం ఉంది. మొదట 2020 ఫిబ్రవరి 15న పీఏసీఎస్‌లకు ఎన్నికలు జరిగాయి. దీంతో 2025 ఫిబ్రవరి 15తో ఐదేళ్ల పదవీకాలం ముగిసిపోయింది. రాష్ట్ర ప్రభత్వం కొత్తగా అధికారంలోకి రావడం ఆవెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించడం సాధ్యపడదని భావించి మరో ఆరు నెలల పాటు గడువు సమయాన్ని పొడిగించింది. దీంతో ఈ నెల 14తో ఈ గడువు సమయం కూడా ముగిసిపోనుంది. రెండోసారి పొడిగింపు లేకపోతే చైర్మన్లు, డైరెక్టర్ల తమ పదవులు కోల్పోనున్నారు.

- పొడిగింపుపై పైరవీలు

డీసీసీబీ, పీఏసీఎస్ చైన్మన్లుగా కొనసాగుతున్న చాలా మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో రెండోసారి రెన్యూవల్ కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. డీసీసీబీ చైర్మన్‌తో పాటు పీఏసీఎస్ చైర్మన్లు తమకున్న పరిచయాలు, పలుకుబడితో పదవులను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం సర్పంచ్‌లు, జడ్పీటీసీ, ఎంపీటీసీలు ఎవరు లేకపోవడంతో పీఏసీఎస్ చైర్మన్లకు ప్రొటోకాల్ ఉండడంతో ఈ పదవులకు ప్రాధాన్యం ఏర్పడింది. మరోసారి గడువు సమయాన్ని పొడిగించాలని ప్రభుత్వంపై ఒత్తిళ్లు తెస్తున్నారు. ప్రభుత్వం కూడా సీఏసీఎస్‌ల పదవీ కాలాన్ని పొడిగించేందుకు అవకాశం ఉందన్న అభిప్రాయాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఎందుకంటే త్వరలోనే స్థానికసంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. హైకోర్టు ఆదేశాల ప్రకారం సెప్టెంబరు 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. ఎన్నికలకు ముందు సొసైటీలను రద్దు చేస్తే స్థానిక ఎన్నికలపై కొంత ప్రభావం పడే అవకాశం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తం




అవుతోంది. ఈక్రమంలో ప్రభుత్వం గడువు పొడిగించేందుకు అవకాశం ఎక్కువగా ఉందంటున్నా రు. ఏది ఏమైనప్పటికీ ఈనెల 14తో గడువు ముగుస్తుండడంతో ప్రభుత్వ నిర్ణయమే కీలకంగా మారనుంది.

# సినిమా



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వరలక్ష్మి..

గతేడాది వివాహాబంధంలోకి అడుగుపెట్టింది కోలీవుడ్ అందాల తార వరలక్ష్మి శరత్ కుమార్. ముంబైకి చెందిన గ్యాలరీస్ట్ నికోలాయ్ సచ్‌దేవ్?తో కొత్త జీవితం ప్రారంభించింది. పెళ్లి తర్వాత సినిమాలు బాగా తగ్గించేసిందీ ముద్దుగుమ్మ. గతేడాది హనుమాన్ తో సహా ఏకంగా ఆరు సినిమాల్లో నటించిన వరలక్ష్మి.. ఈ ఏడాదిలో ఇప్పటివరకు కేవలం రెండు సినిమాల్లో నే కనిపించింది. ఈ ఏడాది ప్రారంభంలో విశాల్ తో కలిసి మదగజరాజ మూవీలో నటించిన వరలక్ష్మి కొన్ని నెలల క్రితమే శివంగి సినిమాతో మన ముందుకు వచ్చింది. ఇటీవలే తన మొదటి వివాహ వార్షికోత్సవాన్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసుకున్న వరలక్ష్మి ప్రస్తుతం తన భర్తతో కలిసి మ్యారేజ్ లైఫ్ ను ఎంజాయ్ చేస్తోంది. సినిమాల సంగతి పక్కన పెడితే వరలక్ష్మికి సామాజిక స్పృహ ఎక్కువ. గతంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టింది. తాజాగా మరోసారి తన గొప్ప మనసును చాటుకుందీ అందాల తార.

హెల్పింగ్ హ్యాండ్స్ హ్యుమానిటి స్వచ్ఛంద సంస్థ పిల్లలకు తనవంతుగా సాయం అందించింది వరలక్ష్మి. తన భర్త నికోలయ్ సచ్ దేవ్ తో కలిసి అనాథ పిల్లలకు ఇష్టమైన చెప్పులు, షూస్‌ను అందించింది. అలాగే వారితో సరదాగా గడిపి పిల్లలకు మర్చిపోలేని జ్ఞాపకాలను అందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది వరలక్ష్మి. ఆరు నెలల క్రితం ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానంటూ ఎమోషనల్ అయ్యింది. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. వీడియోను చూసిన సినీ అభిమానులు, నెటిజన్లు వరలక్ష్మి నికోలయ్ దంపతులపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం జన నాయగన్ సినిమాలో ఓ కీలక పాత్ర పోషిస్తోంది వరలక్ష్మి శరత్ కుమార్. విజయ్ దళపతి ఇందులో హీరోగా నటిస్తున్నాడు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమా రిలీజ్ కానుంది. రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్న విజయ్ కు ఇది ఆఖరి సినిమా కావొచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జన నాయగన్ తో పాటు మరికొన్ని సినిమాల్లో నటిస్తోంది వరలక్ష్మి.



## చిన్నగా ఉన్నాయని చింతపడొద్దు.. భోజనం తర్వాత ఇలా చేస్తే..

డయాబెటిస్ ఒక ప్రమాదకరమైన వ్యాధి. రక్తంలో అధిక షుగర్ లెవల్స్ గుండె ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంటాయి. ఇది స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఇది దృష్టిని కూడా ప్రభావితం చేస్తుంది. ఆహారం, జీవనశైలిలో అవసరమైన మార్పులు చేసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. సోంపు గింజలు డయాబెటిక్ రోగులకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

సోంపు గింజలు (%టవఅఅవశ్రీ ంవవసం%) మన వంటగదిలో ఉండే ఒక సాధారణ పదార్థం. వీటిని వంటలో రుచి కోసం, నోటి దుర్వాసన పోగొట్టడానికి ఉపయోగిస్తుంటారు. అయితే, వీటిలో బ్లడ్ షుగర్ స్థాయిలను నియంత్రించే శక్తివంతమైన ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. సోంపులో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఈ పోషకాలు రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా, సోంపులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. దీనివల్ల గ్లూకోజ్ రక్తంలో నెమ్మదిగా విడుదలవుతుంది. ఇది భోజనం తర్వాత బ్లడ్ షుగర్ స్థాయిలలో ఆకస్మిక పెరుగుదలను నిరోధిస్తుంది.

సోంపు గింజల నీటిని తయారు చేయడం చాలా సులభం:

ఒక గ్లాసు నీటిలో ఒక టీస్పూన్ సోంపు గింజలు వేయండి.

ఈ నీటిని రాత్రంతా నానబెట్టండి.

ఉదయం, ఈ నీటిని వడకట్టి పరగడుపున తాగండి.

ఈ నీటిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ స్థాయిలు అదుపులో ఉంటాయి. అయితే, ఇది మధుమేహానికి పూర్తి పరిష్కారం కాదు, కేవలం ఒక సహాయక చికిత్స మాత్రమే అని గుర్తుంచుకోవాలి. మీరు మధుమేహంతో బాధపడుతుంటే, తప్పనిసరిగా మీ డాక్టర్‌ను సంప్రదించి, వారు సూచించిన మందులను వాడాలి. సోంపు గింజల నీటిని ఒక అనుబంధ చికిత్సగా మాత్రమే ఉపయోగించాలి.

మధుమేహాన్ని నియంత్రించడంలో సోంపు గింజల నీటితో పాటు, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా చాలా ముఖ్యం. ఈ జీవనశైలి మార్పులు మధుమేహాన్ని సమర్థవంతంగా నియంత్రించడానికి సహాయపడతాయి.

సోంపు గింజలు ఫైబర్, విటమిన్ సి, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, ఐరన్ మొదలైన మూలకాలను కలిగి ఉంటాయి. అవి యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉన్నట్లు తేలింది.

సోంపు గింజల్లో ఫైటోకెమికల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ పరిమాణాన్ని పెంచుతాయి. ఇది రక్తంలో చక్కెరను నియంత్రించడంలో



సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను కూడా తగ్గిస్తుంది.

మీరు సోంపు గింజలను అలాగే తినవచ్చు. లేదా సోంపు గింజల నీటిని తాగవచ్చు. డయాబెటిక్ రోగులు సోంపు టీ తయారు చేసుకుని తాగవచ్చు. ప్రతిరోజూ భోజనం తర్వాత సోంపు గింజల్లో నానబెట్టిన నీరు తాగడం వల్ల చక్కెర స్థాయిలు నియంత్రించవచ్చు. బరువు తగ్గడానికి కూడా ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.

గమనిక: ఈ కథనం సాధారణ సమాచారం ఆధారంగా రూపొందించాం. టీవీ8 న్యూస్ దీనిని ఆమోదించదు. వీటిని పాటించే ముందు ఎల్లప్పుడూ వైద్య సలహా తీసుకోవాలి.

## హార్ట్ అటాక్ రాకుండా ఉండాలంటే వెంటనే ఈ అలవాట్లను మానేయండి..!



మన బాడీలో కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరిగిపోతే హార్ట్ అటాక్, స్ట్రోక్, హై బీపీ లాంటి ప్రాబ్లమ్స్ వచ్చే ఛాన్సెస్ చాలా పెరుగుతాయి. అందుకే కొలెస్ట్రాల్‌ను టైమ్‌కు కంట్రోల్‌లో ఉంచుకోవడం ఇంపార్టెంట్. కొన్ని బ్యాడ్ హ్యాబిట్స్ వల్ల ఇది మరింత ఎక్కువగా పెరుగుతుంది. డైలీ లైఫ్‌లో కొన్ని చెడు అలవాట్లను మానుకుంటే మన గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. ఈ హ్యాబిట్స్ మొదట్లో చిన్నవిగా అనిపించినా.. దీర్ఘకాలంలో మన ఆరోగ్యానికి పెద్ద సమస్యలను తెచ్చిపెడతాయి.

బ్యాడ్ ఫుడ్ హ్యాబిట్స్

ఫ్యాట్స్, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉన్న ఫుడ్స్ కొలెస్ట్రాల్ పెరగడానికి మెయిన్ రీజన్స్. రెడ్ మీట్, నెయ్యి, పన్నీర్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌తో చేసిన ఫుడ్స్ దీన్ని బాగా పెంచుతాయి. ఇవి బ్లడ్ వెసెల్స్‌లో ఫ్యాట్ చేరడానికి దారి తీస్తాయి. గుండె ఆరోగ్యం కోసం వీటిని తక్కువగా తినాలి.

ఫ్రైడ్, ఫాస్ట్ ఫుడ్స్

బర్గర్, పిజ్జా, సమోసా, ఫ్రెంచ్ ఫ్రైస్ లాంటి ఫాస్ట్ ఫుడ్స్‌లో ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి బ్యాడ్ కొలెస్ట్రాల్ (%ాణూ%) లెవెల్స్‌ను పెంచడమే కాకుండా.. గుడ్ కొలెస్ట్రాల్ (%ఎణూ%) లెవెల్‌ను తగ్గిస్తాయి. వీటిని తక్కువగా తింటే కొలెస్ట్రాల్ కంట్రోల్‌లో ఉంటుంది.

యాక్టివిటీ లేకపోవడం

డైలీ కరెక్ట్‌గా ఫిజికల్ యాక్టివిటీస్ లేకపోతే బాడీలో ఫ్యాట్ పేరుకుపోతుంది. ఎక్సర్‌సైజ్ లేకుండా ఎక్కువ టైమ్ కూర్చుంటే కొలెస్ట్రాల్ లెవెల్స్ పెరగవచ్చు. మార్నింగ్ లేచి కొద్దిసేపు వాకింగ్, లైట్ ఎక్సర్‌సైజ్ లాంటి హ్యాబిట్స్ పెంచుకోవడం చాలా అవసరం.

స్మోకింగ్, ఆల్కహాల్

ఈ రెండు హ్యాబిట్స్ గుండె ఆరోగ్యాన్ని చాలా డ్యామేజ్ చేస్తాయి. ఇవి గుడ్ కొలెస్ట్రాల్‌ను తగ్గించి బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. బ్లడ్ వెసెల్స్‌లో ఫ్యాట్ పేరుకుపోవడం వల్ల హార్ట్ అటాక్ వచ్చే ఛాన్సెస్ పెరుగుతాయి. వీటిని పూర్తిగా మానేయడం బెటర్.

స్ట్రెస్, నిద్రలేమి

స్ట్రెస్ ఎక్కువగా ఉండటం వల్ల కార్టిసాల్ హార్మోన్ లెవెల్ పెరుగుతుంది. ఇది బాడీలో ఫ్యాట్ స్టోరేజ్‌ను బ్యాలెన్స్ లేకుండా చేస్తుంది. కరెక్ట్‌గా నిద్ర లేకపోవడం వల్ల బాడీకి పూర్తిగా రెస్ట్ దొరకదు. ఎక్కువ కాలం స్ట్రెస్ కూడా కొలెస్ట్రాల్‌ను ఎఫెక్ట్ చేస్తుంది.

ప్రాసెస్డ్ ఫుడ్స్

కుకీస్, కేక్స్, చాక్లెట్స్, స్వీట్స్, కోల్డ్ డ్రింక్స్ లాంటి ఫుడ్స్‌లో షుగర్, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ట్రైగ్లిసరైడ్స్, బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను స్పీడ్‌గా పెంచుతాయి. అందుకే వీటిని తినడం మానేయడం లేదా తక్కువగా తీసుకోవడం మంచిది.

గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే లైఫ్‌లో చిన్న చిన్న చేంజెస్ తీసుకురావాలి. కొలెస్ట్రాల్‌ను కంట్రోల్ చేయాలంటే మనమే కొన్ని రూల్స్ ఫాలో అవ్వాలి. ఫిజికల్ వర్క్, గుడ్ ఫుడ్ హ్యాబిట్స్, స్ట్రెస్ తగ్గించుకోవడమే మార్గం.

## టీమిండియాకు భారీ షాక్.. ఆసియా కప్‌కు ఆ టాప్ ప్లేయర్లు దూరం

క్రికెట్ అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆసియా కప్ 2025 కోసం భారత జట్టులో ఎవరు ఉంటారనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. ఒకపక్క టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ గాయం నుంచి కోలుకుంటున్నారు. ఇప్పుడు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ గురించి ఒక కీలకమైన అప్‌డేట్ వచ్చింది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఆసియా కప్ జట్టు ఎంపికకు ముందు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొనాల్సి ఉంది. ఒకవేళ అతను ఫిట్‌గా లేకపోతే, టీమిండియాకు అది పెద్ద ఎదురుదెబ్బే.

భారత వైట్‌బాల్ క్రికెట్ జట్టుకు హార్దిక్ పాండ్యా ఒక స్ట్రాంగ్ ఆల్ రౌండర్. అతను 2024 టీ20 వరల్డ్ కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయితే, అతని ఫిట్‌నెస్ ఇప్పుడు ఆసియా కప్ 2025కు ముందు ప్రశ్నార్థకంగా మారింది. జూలై మధ్య నుంచి ముంబైలో హార్దిక్ కఠినంగా ప్రాక్టీస్ చేస్తున్నప్పటికీ, ఆసియా కప్ జట్టులో స్థానం దక్కించుకోవాలంటే తప్పనిసరిగా ఫిట్‌నెస్ టెస్ట్ పాస్ అవ్వాలి.

హార్దిక్ పాండ్యా కంటే ముందు, మరో స్టార్ ఆటగాడు శ్రేయస్ అయ్యర్ జూలై 28-29 మధ్య ఫిట్‌నెస్ టెస్టులో పాల్గొన్నాడు. అతను ఫిట్‌గా ఉన్నట్లు ప్రకటన వచ్చింది. దీంతో ఆసియా కప్ జట్టులో అతని స్థానం దాదాపు ఖాయం అయినట్లు తెలుస్తోంది. అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024 టైటిల్ గెలిచింది. అలాగే, ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్‌కు చేర్చాడు. 2023 డిసెంబర్ తర్వాత అయ్యర్ భారత్ తరపున ఒక్క టీ20 మ్యాచ్ కూడా ఆడలేదు. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీలో అతను అత్యధికంగా 243 పరుగులు చేసి అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. భారత టీ20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా హెర్నియా సర్జరీ తర్వాత కోలుకుంటున్నారు. ఆసియా కప్‌లో ఆడటంపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే, అతను సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఆసియా కప్‌లో ఆడేందుకు సిద్ధంగా ఉన్నట్లు సూచనలు ఇచ్చారు. నివేదికల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్‌కు నేషనల్ క్రికెట్ అకాడమీలో మరో వారం పాటు ప్రాక్టీస్ చేయాల్సి ఉంది. అక్కడ ఫిజియో, మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌ను పర్యవేక్షిస్తాయి. జోష్ హేజిల్‌వుడ్ : గతేడాది జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు రూ.12.50 కోట్ల భారీ ధరకు సొంతం చేసుకుంది. అయితే అతడు నడుం నొప్పి గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. ఈ గాయం కారణంగానే చాంపియన్స్ ట్రోఫీకి




కూడా దూరమయ్యాడు. ఇక తాజా సీజన లో అతడు ఆడతాడా? లేదా? అనే విషయంలో ఇప్పటికీ స్పష్టత రాలేదు. ఆడకపోతే మాత్రం ఆర్సీబీకి పెద్ద బొక్కే.

మయాంక్ యాదవ్ : లక్నో సూపర్ జెయింట్స్ యువ పేసర్ మయాంక్ యాదవ్‌ను రూ.11 కోట్లకు రిటైన్ చేసుకుంది. గాయం నుంచి కోలుకుంటున్న మయాంక్ యాదవ్ ఐపీఎల్ తొలి అర్ధ భాగానికి దూరం అయ్యాడు. రెండో అర్ధ భాగంలో ఆడేది కూడా అనుమానంగానే ఉంది. ప్రస్తుతం బెంగళూరులోని %దీజజ×% సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టాడని సమాచారం.మిచెల్ మార్ష్ : ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్‌ను లక్నో సూపర్ జెయింట్స్ రూ.3.40 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ వెన్నునొప్పి సమస్య కారణంగా ఐపీఎల్ 2025 తొలి అర్థభాగానికి అందుబాటులో ఉండడం లేదు. ఇదే గాయం కారణంగా అతడు ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో కూడా పాల్గొనలేదు. జస్‌ప్రీత్ బుమ్రా : టీమిండియా స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాను రూ. 18 కోట్లకు రీటెయిన్ చేసుకుంది ముంబై ఇండియన్స్. అయితే ఆస్ట్రేలియాతో జరిగిన పర్యటనలో బుమ్రా నడుం నొప్పితో ఇబ్బంది పడ్డాడు. అప్పటి నుంచి బుమ్రా ఆటకు దూరమయ్యాడు. ఈ గాయం కారణంగానే చాంపియన్స్ ట్రోఫీకి కూడా దూరంగా ఉన్నాడు. ఇక తాజాగా ఐపీఎల్ కు కూడా దూరమయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం అందుతున్న సమాచాం ప్రకారం ఐపీఎల్ తొలి రెండు వారాలకు అతడు అందుబాటులో ఉండడని తెలుస్తోంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..